


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




మంగళవారం 16 జూన్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి




భానుపురి/కలెక్టరేట్

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ప్రజలు సమర్పించిన దరఖాస్తులకు ఆయా శాఖలు ఖచ్చితమైన సమాచారాన్ని సంబంధిత ఫార్మేట్ లో అందించాలని, రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలలో శానిటేషన్, త్రాగునీరు సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించడానికి జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి వెంటనే చర్యలు చేపట్టాలని, వర్షాకాలం మొదలైనందువలన ప్రకృతి వైపరీత్యాల వలన ఏవైనా అత్యవసర పరిస్థితులు వస్తే డిజాస్టర్ మేనేజ్మెంట్ టీమ్స్ అందుబాటులో ఉంటాయి కావున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రెడ్ క్రాస్ సంస్థలు మానవతా దృక్పథంతో సేవలు అందిస్తున్న అందువలన వారి యొక్క సేవలు మోటివేషన్ చేయటానికి అధికారులు, సంబంధిత శాఖలు కృషి చేయాలనివారి యొక్క సేవలు వినియోగించుకోవాలని అన్నారు, SIR లో భాగంగా వారికి ఖచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలని అధికారులు అందుబాటులో ఉండాలని, వివిధ శాఖలలో సమీక్ష సమావేశాలు పెండింగ్ లో ఉంటే వెంటనే నిర్వహించుకోవాలని, ఈ యాసంగి సీజన్ లో జిల్లాలో 3 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగినదని ధాన్యం కొనుగోలులో సహకరించిన అదనపు కలెక్టర్, సివిల్ సప్లై, డిఆర్డిఏ, మెప్మా, అగ్రికల్చర్ , మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల తాసిల్దార్ లు అందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతున్నానని, ధాన్యం కొనుగోలులో ఇంకా ఏమైనా పెండింగ్ ఉంటే వెంటనే పరిష్కరించు కోవాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 58 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 10, డీపీఓ 7, ఫిషరీస్ 5, డి ఆర్ డి ఏ 4, మిగిలిన 31 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని మొత్తం 113దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జడ్పీ సీఈవో శిరీష, డిఎంహెచ్ఓ వెంకటరమణ, సిపిఓ కిషన్ నాయక్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డిఇఓ అశోక్ , స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావులి ఇతర జిల్లా అధికారులు తదితరులు హాజరైనారు

## జిల్లా వ్యాప్తంగా ఆహార భద్రతపై తనిఖీలు చేపట్టాలి

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆహార భద్రతపై జిల్లా స్థాయి సలహా కమిటీ (డీఎల్ఏసీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆహార భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**-15 రోజులకొకసారి కార్యాచరణ ప్రణాళిక, ప్రత్యేక నిఘా**

ప్రతి పదిహేను 15 రోజులకు ఒకసారి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని ఆదేశించారు. వినియోగదారులకు స్వచ్ఛమైన పాలు అందేలా పాలు, పాల ఉత్పత్తుల విక్రయదారులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిత్యవసర పాలు, నూనెలు, మాంసం, గుడ్లు, స్వీట్లు, మరియు సిద్ధం చేసిన ఆహార పదార్థాలపై నిఘా పెంచి, నమూనాల సంఖ్యను పెంచాలని ఆదేశించారు.

**-జాతీయ రహదారిపై దాడులు:**

65వ జాతీయ రహదారిపై ఉన్న హోటళ్లు, దాబాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి ఆహార నాణ్యతను పరిశీలించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గతంలో కేసులు నమోదైన వారికి వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. పాఠశాలలు, అంగన్వాడీల్లో శిక్షణ



పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండే వారికి, చిన్న పిల్లలకు ఆహారం అందించే అంగన్వాడీ కార్యకర్తలకు దశలవారీగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు సైతం ఆహార భద్రతపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాల న్నారు. అలాగే పాఠశాలల్లో ఆహార వస్తువుల నిల్వ, భద్రతకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమాజానికి హానికరమైన నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తుల తయారీ, నిల్వ, రవాణా మరియు అమ్మకాలపై ఆహార భద్రత, పోలీస్, మరియు ఆరోగ్య శాఖలు సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.


**-ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ తప్పనిసరి**

ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం, 2006 ప్రకారం జిల్లాలోని చిన్న, పెద్ద ప్రతి ఆహార వ్యాపార నిర్వాహకుడు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. వినియోగదారుల్లో చైతన్యం తేవడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ వాహనం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కల్తీ ఆహారంపై ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజారోగ్య పరిరక్షణకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కల్తీ ఆహారం లేదా నిబంధనల ఉల్లంఘనలను గుర్తిస్తే గూగుల్ ప్లే స్టోర్ లోని ఫుడ్ సేఫ్టీ కనెక్ట్ యాప్ ద్వారా గానీ, లేదా జిల్లా ఆహార భద్రతా కార్యాలయం 9133291926, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం 08684-222666, రాష్ట్ర ఆహార భద్రతా హెల్ప్‌లైన్ 9100105795, 040-21111111 హెల్ప్‌లైన్ నంబర్ల ద్వారా గానీ ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎంహెచ్వో వెంకటరమణ, డిటిడిఓ శంకర్, ఎస్సి డిడి దయానందరాణి,డిఐఓ కోటి రత్నం డిడబ్ల్యూఓ, నరసింహారావు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులు పరిష్కారం


భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పి ని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.






## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి



భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ లలో ఫీజుల దోపిడితో పాటు పుస్తకాల విక్రయాలను, విద్యాహక్కు చట్టం ప్రకారం 25% పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని కోరుతూ సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ కు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ,బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్ చారి పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు జిల్లేపల్లి దుర్గాప్రసాద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడి వల్ల ఎంతోమంది పేదలు ఆర్థికంగా నష్టపోతున్నారని పుస్తకాలను విద్యాసంస్థల లోనే మార్కెట్ రేటు కన్నా ఎక్కువ స్థాయిలో పుస్తకాలను అమ్మడం వల్ల ఎంతోమంది పేదలు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పుస్తకాలు యూనిఫార్మ్ షూస్ అమ్మడం నిషేధం ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్ల డబ్బులు అధికంగా వసూలు చేస్తున్నారని జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యాసంస్థలలో పేరెంట్స్ తో కమిటీ వేసి ఫీజులను బహిర్గతం చేయాల నిబంధన ఉన్న విద్యాసంస్థలు తుంగలో తొక్కుతున్నారని అన్నారు విద్యా హక్కు కు చట్టం ప్రకారం ప్రతి విద్యా సంస్థ 25 శాతం ఫీజులు పేదలకు తగ్గించాలని కోర్టు నిబంధనలు వున్న వాటిని విస్మరించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ప్రజల నుండి ఫీజులను దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని లేనిపక్షంలో మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు..


## విద్యార్థులకు పూలతో స్వాగతం



భానుపురి/సూర్యాపేట టౌన్

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు వినూత్నంగా స్వాగతం పలికారు. మొదటి రోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పూలు అందజేస్తూ ఆహ్వానించారు. పాఠశాల ఆవరణను రంగు కాగితాలు, మామిడాకులతో అందంగా అలంకరించారు. అలాగే విద్యార్థులకు తొలి రోజే నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

## ఆర్య వైశ్య మహాసభ ప్రక్షాళన కోసం నడుంబిగిస్తున్న మిడి దొడ్డి శ్యామ్ సుందర్



భానుపురి/ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో కేవలం 2 ఓట్ల తేడాతో నిష్క్రమించిన మిడి దొడ్డి శ్యామ్ సుందర్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రక్షాళన కొరకు నడుం బిగించారు.అందులో భాగంగా సోమవారం హైదరాబాద్ నుండి ఖమ్మం వెళుతూ మధ్యలో సూర్యాపేట లో రాష్ట్ర యువజన నాయకులు మీలా వంశీ నివాసం లో కొంచం సేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం ఖమ్మం లో ఆర్య వైశ్య సంఘం ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆర్య వైశ్య మహాసభ ప్రక్షాళన కొరకు భవిష్యత్ లో నిర్ణయించే పోరాటాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్యవైశ్య మహాసభ నాయకులతోపాటు మీలా వంశీ ఉన్నారు.

## ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం కృషి చేయాలి

భానుపురి/సూర్యాపేట టౌన్




విద్యాసంస్థల్లో అధిక ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ కోరారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రియల్ ఎస్టేట్ కార్యాలయం నుండి విలేకరులతో మాట్లాడారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ప్రస్తుతం చదువుకునే రోజుల నుండి చదువుకొనే రోజులకు మారాయని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నియంత్రణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం హర్షనీయమని కొనియాడారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి వెళ్లకుండా తమిళనాడు, యూపీ, ఢిల్లీ రాష్ట్రాల తరహాలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఎంతోమంది ప్రజలు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చదువుల కోసం లక్షలాది రూపాయలు అప్పులు చేస్తూ అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్యను కార్పొరేట్ తరహాలో ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చొరవ తీసుకోవాలన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం వచ్చేంతవరకు విద్యార్థులు, ఉద్యమకారులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## కల్నల్ సంతోష్ బాబు జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి





భానుపురి/సూర్యాపేట ప్రతినిది

కల్నల్ సంతోష్ బాబు జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, దేశ సేవ కై , మాతృ భూమి రక్షణ కు ముందుకు రావాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. మహావీరచక్ర కల్నల్ సంతోష్ బాబు ఆరవ వర్ధంతి వేడుకలను సూర్యాపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్నల్ సంతోష్ బాబు చౌరస్తాలో ఆయన విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో పూర్వ సైనికుల ఆధ్వర్యంలో సంతోష్ బాబు విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది లు పాల్గొన్నారు. ఆర్మి సంప్రదాయంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాల్వాన్ లోయలో చైనా జవాన్ లతో జరిగిన యుద్ధంలో కల్నల్ సంతోష్ బాబు వీరమణం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, కొణతం రాజేష్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, నాగుల వాసు, కల్నల్ శ్రీనివాసరావు రిటైర్డ్, ఎక్స్ సర్వీస్ మెన్ మేజర్ బిఎస్ఎన్ స్వామి, సుబెదార్ నీరజ్ దుబె రిటైర్డ్, హవల్దార్ సాగర్ దులాసి, డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ వెంకట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెబల్ శ్రీను, మన్నెం మల్లేష్ యాదవ్, ఆలేటి మాణిక్యం, గడ్డం వెంకన్న, నరేందర్ నాయుడు, రుక్మారావు, పాండు రంగాచారి, ఎన్ సిసి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.అల్పాహారం పంపిణీ కల్నల్ సంతోష్ బాబు ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి సంతోషి ఆద్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు,తోట శ్యామ్ ప్రసాద్, బిక్కుమళ్ల కృష్ణ, చల్లా లక్ష్మయ్య, మిట్టపల్లి రమేష్, సోమ ప్రవీణ్ , బెలిదె శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు

# అడ్మిషన్ల కోసం అధ్యాపకుల వేట







భానుపురి /నూతనకల్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల కోసం అధ్యాపకులు గ్రామ గ్రామాన తిరుగుతున్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని కోరుతున్నారు. అందుకు జూనియర్ నెమ్మికల్ అధ్యాపకులు సోమవారం నూతనకల్, ఎర్ర పహాడ్, చిన్ననేమిల, పెద్ద నేమిలా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల వివరాలను సేకరించారు. ఆయా పాఠశాలల్లోని ఉత్తీర్ణులైన విద్యార్థుల యొక్క ఫోన్ నెంబర్లు హాల్ టికెట్ నెంబర్లను తీసుకొని విద్యార్థుల తల్లిదండ్రులను కలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలో చేరిన విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుంది.మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు మెటీరియల్ పంపిణీ తో పాటు స్కాలర్షిప్లను కూడా మంజూరు చేస్తుంది. విద్యార్థులు ఎలాంటి ఫీజులు లేకుండా ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశాన్ని కల్పించింది. ప్రభుత్వ కళాశాలలో చేరుతున్న విద్యార్థులు ఉత్తీర్ణులైన తర్వాత ఇంజనీరింగ్ మెడిసిన్ తదితర వృత్తి విద్యా కోర్సులను ఉచితంగా అందిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలోని చేర్పించాలని అధ్యాపకులు వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. తల్లిదండ్రులు తమ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ కళాశాలలోనే తమ విద్యార్థులను చేర్పిస్తామని హామీ ఇచ్చారు. నాగార్జున ఉన్నత పాఠశాలలో 35 మంది విద్యార్థులు విద్యనభ్యసించగా వారిని చేర్పించాలని కరస్పాండెంట్ మారగాని వెంకన్నను అభ్యర్థించారు. ఆయన స్పందిస్తూ తమ పాఠశాలలో జరిగిన విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని వివరించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు నాయక్ ను కలవగా ఆయన పాఠశాలలో చదివిన 90 మంది విద్యార్థుల్లో 85 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని వారిలో ఇప్పటికే 20 మంది విద్యార్థులు నిమ్మికల్ ప్రభుత్వ కళాశాలలో చేరినట్లు పేర్కొన్నారు అనంతరం చిన్న నేమిల పెద్ద నేమిలా ఎర్ర పహాడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి శివయ్య లతోపాటు రామలింగారెడ్డి ని కలిసి ప్రభుత్వ కళాశాలలో ఉన్న వసతుల వివరాలను అధ్యాపకులు గుణగంటి వెంకటేశ్వర్లు సైదాచారి లింగయ్య లైబ్రేరియన్ గురువారెడ్డిలు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులకు సూచించారు.

## అవినీతి పాల్పడ్డ జెడ్పీ సీనియర్ అసిస్టెంట్ మెయినుద్దీన్ సస్పెన్షన్

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్



పంచాయతీ కార్యదర్శుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడిన జడ్పి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎస్ కె .మెయినోద్దీన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో గరిడేపల్లి మండలంలో పని చేస్తున్న సమయంలో అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు విచారణలో రుజువు కావడంతో మెయినోద్దీన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మెయినోద్దీన్ గతంలో గరిడేపల్లి మండలంలో సీనియర్ అసిస్టెంట్గా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో ఆయన తన పరిధిలోని పలువురు పంచాయతీ కార్యదర్శుల నుండి వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి.కలెక్టర్ ఆదేశాల మేరకు మెయినోద్దీన్ చేసిన వసూళ్లపై ఎంక్వైరీ చేపట్టగా విచారణలో పంచాయతీ కార్యదర్శుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు ఆధారాలతో సహా నిజాలు నిరూపితమయ్యాయి. విచారణ నివేదిక ఆధారంగా సదరు సీనియర్ అసిస్టెంట్పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కఠిన చర్యలు తీసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం, అవినీతిని సహించేది లేదనే హెచ్చరికలతో ఆయనను సస్పెండ్ చేస్తూ సోమవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా అవినీతికి పాల్పడితే ఇలాంటి చర్యలే ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

## పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్



సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో కుడకుడ,నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూముల్లో గత 7సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి అని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ నిలువ నీడ లేని నిరుపేదలు సూర్యాపేట , నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో గత ఏడు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు అన్నారు. గత ఏడాది కురిసిన అతి భారీ వర్షాల వల్ల పేదల గుడిసెలు నేల మట్టం అయ్యాయి అని తెలిపారు.పేదలు అప్పులు చేసి గుడిసెలు తిరిగి నిర్మించుకొని జీవిస్తున్నారు అన్నారు.ఈ వారంలో కురిసిన వర్షం,గాలి దుమారం వల్ల గుడిసెలు మొత్తం నేల మట్టం అయ్యి పేదలు నివసించే పరిస్థితి లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.మళ్ళీ పేదలు గుడిసెలు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేదు అన్నారు.తక్షణమే స్పందించి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి అని కలెక్టర్ గారిని కోరడం జరిగిందన్నారు. లేని యెడల గుడిసెలు వేసుకున్న పేదలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని తెలియజేశారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బడే తొలి పునాది

-తల్లిదండ్రులు బడి వరకు నడిపిస్తే బడి మిగిలిన జీవితం అంతా నడిపిస్తుంది

భానుపురి/సూర్యాపేట ప్రతినిధి

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బడే తొలి పునాది అని, జీవితానికి సరైన దిశానిర్దేశం చేసేది విద్య మాత్రమే అని విద్యావేత్తలు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి చిన్నారి బడికి వెళ్లి, చదువు ద్వారా గొప్పగా ఎదగాలని కోరుతూ పాఠశాలల్లో, ప్రభుత్వ భవనాలపై అవగాహన నినాదాలు ముస్తాబవుతున్నాయి.ఇటీవల ఒక పాఠశాల గోడపై వేసిన వాల్ పెయింటింగ్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. “తల్లిదండ్రులు బడి వరకు నడిపిస్తే, బడి మిగిలిన జీవితం అంతా నడిపిస్తుంది” అనే సందేశంతో పాటు, ఇద్దరు బడి పిల్లల బొమ్మలతో చాలా ఆకర్షణీయంగా తీర్చిద్దారు. బడి అంటే కేవలం అక్షరాలు నేర్పే చోటు కాదు, పిల్లల వ్యక్తిత్వాన్ని, ఆలోచనా శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని తీర్చిద్దే పవిత్ర ఆలయమనే భావన ఈ చిత్రం ద్వారా వ్యక్తమవుతోంది.విద్య ద్వారానే పిల్లలు తమ కలను సాకారం చేసుకోగలరని, సమాజంలో గౌరవంగా జీవించగలరని ఉపాధ్యాయులు చెబుతున్నారు. పేదరికం, నిర్లక్ష్యం, అవగాహన లేమి వంటి కారణాలతో కొంతమంది తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపకుండా చిన్న వయసులోనే పనిలో పెట్టడం వల్ల వారి భవిష్యత్తు చీకటిమయమవుతోంది.

అందుకే ప్రభుత్వం ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తోంది.ప్రతి తల్లిదండ్రుడు తన పిల్లలను కనీసం ప్రాథమిక విద్య అయినా పూర్తి చేయించాలి. చదువు లేని జీవితం దిక్కుతోచని దారి లాంటిది. బడిలో నేర్చుకున్న విలువలే పిల్లలను మంచి పౌరులుగా తీర్చిద్దుతాయి” అని ఓ ప్రధానోపాధ్యాయుడు అన్నారు.గ్రామాల్లో ఇలాంటి వాల్ పెయింటింగ్‌లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పాఠశాలల్లో నమోదు శాతం పెరుగుతోందని అధికారులు తెలిపారు. చదువే సంపద, చదువే శక్తి అనే నినాదంతో ప్రతి చిన్నారిని బడి బాట పట్టించాల్సిన బాధ్యత సమాజానిదేనని విద్యాశాఖ స్పష్టం చేస్తోంది.ప్రతి చిన్నారీ బడికి వెళ్లాలి. చదువుకుని గొప్పగా ఎదగాలి. అప్పుడే తెలంగాణ భవిష్యత్తు బంగారుమయం అవుతుంది.




## పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా ఉంటాం

-విద్యార్థుల్లో పోటీతత్వం పెంచేందుకు నగదు ప్రోత్సాహాలు

భానుపురి/సూర్యాపేట టౌన్



పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జడ్‌పీహెచ్‌ఎస్ హైస్కూల్‌లో పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మంచి సంస్కారం, క్రమశిక్షణ అలవరచుకోవాలని సూచించారు. సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే గురువుల పట్ల గౌరవం, తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత భావం కలిగి ఉండాలని అన్నారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని, ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థిని ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని పేర్కొన్నారు.పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు సహాయం చేయాలని కోరారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు ఇటువంటి పురస్కారాలు ఉపయోగపడతాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా పాఠశాలకు అవసరమైన సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణ పొందుతారని అన్నారు.అనంతరం నగదు పురస్కారాన్ని అందించారు. మొదటి బహుమతి ఎస్. మేఘన రూ.1,00,000, రెండో బహుమతి వి. శృతి రూ.50,000, మూడో బహుమతి దీక్షిత రూ.25,000 ల నగదు పురస్కారాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ సజీవ్ ఎన్.రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి -- వట్టే జానయ్య యాదవ్

భానుపురి/భువనగిరి,



తెలంగాణ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సభకు విస్తృత మద్దతు కూడగట్టే కార్యక్రమంలో భాగంగా స్థానిక హోటల్ వివేరాలో పలువురు బీసీ ప్రజాప్రతినిధులు, నాయకులను కలిసి ఆహ్వానం అందజేశారు.ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడకా వెంకటేశం, వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ తదితర బీసీ నాయకులను కలిసి సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ, భువనగిరి వేదికగా నిర్వహించబడుతున్న తెలంగాణ ఆత్మగౌరవ సభ బహుజన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవాలని అన్నారు. రాజ్యాధికార లక్ష్య సాధన దిశగా ఈ సభ కీలక ఘట్టమని పేర్కొన్నారు. బీసీ సమాజం పెద్ద ఎత్తున పాల్గొని సభ విజయవంతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో సామాజిక న్యాయం, రాజకీయ భాగస్వామ్యం, బహుజన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదేల్ యాదవ్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నీరజ గౌడ్, రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ అనిల్, జిల్లా అధ్యక్షులు కొమరశెట్టి నరసింహులు, పిట్టల శంకర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు షాలిని, ఉపాధ్యక్షురాలు సౌభాగ్య, కార్యదర్శి వనజ, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.